వ్యాపారంలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. జ్యేష్ఠా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో మీకంటే పెద్దవారు కూడా మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. వృత్తిలో అనుకూలత లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మూలా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

మకరం

పరిచయం మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరుతాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలు వింటారు. ఉద్యోగస్థులకు పదోన్నతి లభిస్తుంది. శ్రవణ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

కుంభం

వ్యాపారంలో ప్రయోజనంలేని శ్రమకు గురికాగలరు. సహకారముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. అధిక వ్యయం జరుగుతుంది. అందోళన కలుగుతుంది. పూర్వా భాద్రా నక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మీనం

వృత్తిలో శ్రమ మీద అనుకూలత లభిస్తుంది. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. బంధుమిత్రులను పెంచుకొంటారు. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

—మ ప్



ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఈనెల 18 వ తేదీన న్యూఢిల్లీలో ఆసియా—ఆఫ్రికా న్యాయసంహోవరిషం 9 వ సమావేశాన్ని ప్రారంభించారు.

సతెనపల్లిలో బ్యాడ్మింటన్ పోటీలు

రెండవ రోజు ఫలితాలు

సత్తెనపల్లి, డిశంబరు 25: పద్మశ్రీ సింహరావు స్మారక బల్‌బ్యాడ్మింటన్, క్యారంమ్స్ పోటీలలో రెండవ రోజు ఫలితములు : (మొదటి పేర్లు విజేతలవి.)

బ్యాట్ మింటన్ ఫైన్స్:—(మొదటి రవుండు) సిబయుత్రీ, సత్తెనపల్లి—వెంకటేశ్వరాబాలి బ్యాట్‌మింటన్, 'ఏ' పర్చురావుపేట 23—29, 29—20, 29—28.

శ్రీ వెంకటేశ్వరా బాలీ బ్యాట్‌మింటన్ క్లబ్—ఫైన్ (ఫ్రండ్స్) అసోసియేషన్, మంగళగిరి (వార్ వోవర్) ఫైన్ (ఫ్రండ్స్), సత్తెనపల్లి పి. ఎస్.శర్మ ఫైన్స్, సంతమాగులూరు 26—29, 24—11, 29—20.

రెండవ రవుండు:—

ధనంజయ ఫైన్స్, గుంటూరు—ఫైన్ (ఫ్రండ్స్), సత్తెనపల్లి 29—9, 29—12.

కె. సి. వర్క్స్‌స్పోర్ట్స్ క్లబ్ 'ఏ—పంచాయతి సమితి, మంగళగిరి 29—25,29.11.

మూడవ రవుండ్:—

సత్తెనపల్లి ఎంప్లాయీస్ క్లబ్ ''ఏ ఎసులా—కె.సి. వర్క్స్ స్పోర్ట్స్ క్లబ్ ''ఏ 29—22, 29—12.

బాట్‌మింటన్ డబుల్స్:—

మొదటిరవుండ్:—

జి. రామారావు బి. కబార్డి, గుంటూరు—డి. సాంబశివరావు ఎమ్. శేఖర్ మంగళగిరి 29—5, 29—15. పి. వెంకటరావు బి. వి. కృష్ణమూర్తి, సత్తెనపల్లి—డి. వి. ఆర్ శాస్త్రి కె. హెచ్. బాబ, మంగళగిరి 29—27, 29—16.

రెండవరవుండ్:—

బి. దుర్గారావ్ వి. కె. ఆర్. రజత్వేశ్వరరావ్—జి. చంద్రం వి. కృష్ణమూర్తి, సత్తెనపల్లి 29—19, 29—11.

జి. రామారావ్ బి. కబార్డి, గుంటూరు జె. కృష్ణశర్మ ఎస్. శ్రీనివాసరావు, పిడుగురాళ్ళ 29—21, 29—4.

క్యారమ్స్—సింగిల్స్.

మొదటి రవుండు:—

జి. వెంకటేశ్వర్లు—వి. భాస్కరరెడ్డి 29—8, 29—0 వి. వి. సోమయాజులు సి.హెచ్. అప్పారావు 29—1, 29—17. రమణ, గుంటూరు—పర్చురావుపేట ఎమ్ 9—13, 29—22.

పి. అప్పారావు—ఈశ్వరరావు, 29—0, 29—17.

సి.హెచ్. వి. ఎల్. మూర్తి—జాగర్లమూడి ''ఇ 29—28, 29—1.

ఎ. పురుషోత్తమరావు—చిన్నబ్బాయి 29—7, 29—8.

రామారావు—భవాని 29—1, (అటనుండి మధ్యలో నిష్క్రమించారు.)

ఎ. పురుషోత్తమరావు—బార్గ మూడి ''డి 29—3, 13—29, 29—0

రెండవ రవుండు:—

ఎల్. కాశయ్య—విజయశ్రీ సత్తెనపల్లి 29—25, 29—16

డబుల్స్:— మొదటి రవుండు.

ఎన్.జి.జి.రావ్ సత్తెనపల్లి—హెచ్.అండ్ పార్థసారి సత్తెనపల్లి 29—7, 29—16

రమణ అండ్ జి. వెంకటేశ్వర్లు—ఎల్. రాజయ్య అండ్ పార్థసారి పర్చురావుపేట 29—1, 29—6.

ఎడూ-బండి దొంగిలించినందుకు 6 నెలల జైలు శిక్ష

రాజమండ్రి, డిశంబరు 19: పశ్చిమ గోదావరిజిల్లా ''కామారు'' గ్రామం నుంచి ఎడ్లూ, బండీ దొంగిలించి తెచ్చిన—రాజమండ్రి నివాసి గుండాలపు నారాయణకు, రాజమండ్రిలోని న్యాయ సమాచార శాఖ మొదటి తరగతి మేజిస్ట్రేటు శ్రీ కృష్ణదాసారావు ఆరు నెలల కారాగారశిక్ష విధించారు. ఆ ఎడ్లూబండీ రు. 3000—లు విలువగలవి. రాజమండ్రి టౌను పోలీసు యిన్స్పెక్టరు శ్రీ వాడ్రేవు రామచంద్రుడు 3వ టౌను స్టేషను సబ్ యిన్స్పెక్టరు శ్రీ కె. యేడుగుండరావు సహాయంతో నిందితుడి—చేసి దాఖలు చేశారు.

గడియారాల దొంగకు శిక్ష

సుమారు 1500—విలువ చేసే—6 చేతి గడియారాలు, 3 అలారం గడియారాలు దొంగిలించి: దొంగ— పిల్లిదుర్గారావ్ (నర్సాపురం)కు లేదా సబ్‌మేజిస్ట్రేటుగారు, బూరెలు 15వ రోజుల 6 నెలల కారాగారశిక్ష విధించారు. బూరా గడియారాలను బూరా వ్యాపారి రాజమండ్రి ఫీడరోడ్, నిడదవోలులో దొంగిలించాడు. టౌను పోలీసుఇన్స్పెక్టరు శ్రీ రామచంద్రుడు సబ్ యిన్స్పెక్టరు శ్రీ యేడుగుండరావుగారలు అరెస్టు చేసి దాఖలు చేశారు.

రాష్ట్ర వార్తలు

ప్రతి 15 రోజులకు ధాన్యం నిల్వల ప్రకటన

తూర్పు గోదావరిజిల్లా కలెక్టర్ వివరణ

కాకినాడ, డిసెంబరు 21 : ధాన్యం,బియ్యం నిల్వదారులందరూ తమవద్ద నిల్వలను గురించి తమ తమ ప్రాంతాలలోని అసిస్టెంట్ గ్రేయిన్ పర్చేజ్ ఆఫీసర్‌వద్ద 15 రోజులకు ఒకమారు ప్రకటన చెయాలి. ఈవిధంగా ప్రకటించక పోతే, వారి నిల్వలను స్వాధీనం చేసికొనడం, ప్రాసిక్యూట్ చేయడంవంటి చర్యలకు గురి అవుతారని తూర్పుగోదావరి జిల్లాకలెక్టర్ ప్రకటించారు. ఎక్కడయినా ప్రకటించబడని నిల్వలను కనుగొనే పక్షంలో,వాటిని స్వాధీనంచేసికొంటారు. ఇంకా మిగిలిన వాటినుంచి ధాన్యం లెవీసేకరణ ఉత్తర్వు ప్రకారం యివ్వవలసిన ధాన్యాన్ని తీసుకుంటారు. (స్వ. వి.)

హిందీ గ్రంథాలు ఆంధ్రలో అమ్మవారం

దినపహి సత్యనారాయణకు 'విద్యాభాస్కర్' బిరుదు

రాజమండ్రి, డిసెంబరు 21 : ఈ పట్టణానికి చెందిన శ్రీ దినపహి సత్యనారాయణకు ఆయన హిందీ భాషకు చేసిన సేవకు గుర్తింపుగా, ఉన్నతవిద్యా కేంద్రసంఘంవారు ఆయనకు ''విద్యాభాస్కర్'' బిరుదును ఇచ్చారు.

పలువురు ప్రముఖ హిందీ రచయితల గ్రంథాలను శ్రీ సత్యనారాయణ తెలుగులోనికి అనువదించారు.

తాడేపల్లిగూడెంలో త్యాగరాజ ద్విశత జయంతి

తాడేపల్లిగూడెం, డిసెంబరు 22 : సంగీత సారస్వతానికి తెలుగుభాష అన్నిటికంటే ఎక్కువగా తగినటువంటిదనీ,శ్రీ త్యాగరాజ, క్షేత్రయ్య అన్నమాచార్యులవంటివారేకాక, మైసూరుకు చెందిన శ్రీ వాసుదేవాచార్యులవంటి వారు కూడా సంగీతానికి మిగతా భాషలను వదలి తెలుగునే వాడటంబట్టి యిది సుస్పష్టంగా తెలుస్తోందనీ యిది తెల్గవారు గర్వపడదగిన విషయం అనీ, స్థానిక మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఇ. వరదారెడ్డి, డిసెంబరు 9వ తేదీన త్యాగరాజ ద్విశతజయంతి ఉత్సవాలను ప్రారంభిస్తూ ప్రసంగించిన సందర్భంగా పేర్కొన్నారు.

సంగీతం ప్రాముఖ్యమును వివరించి విద్యా సంస్థలలోసంగీతానికి ప్రాధాన్యం తీసుకురావాలనీ, ప్రతితాలూకా కేంద్రంలోను సంగీత కచ్చేరీలకు ఆడిటోరియములు నిర్మించాలనీ ఆయన సూచించారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ సంయుక్త కార్యదర్శి శ్రీ కె. వి. సుబ్బారావు సంగీతానికి, ఆధ్యాత్మికత ప్రాతిపదిక అని పేర్కొన్నారు.

శ్రీ వై. తాతారావు, శ్రీ యర్రమూడి సూర్యనారాయణమూర్తి,డాక్టర్ కొడే వెంకటరావు కూడా ప్రసంగించారు.

అంతకుముందు శ్రీ త్యాగరాజ ఆరాధన జరిగింది.

నరసాపురంకు చెందిన వెంపటి సోదరీమణుల సంగీతకచేరీతో కార్యక్రమం సమాప్తం అయింది. శ్రీ ఆర్. సాంబమూర్తి, శ్రీ సి. కృష్ణమూర్తి వక్కవాద్యాలు వాయించారు.

సమితి తరపున శ్రీ వరదారెడ్డి, ఇరువురు బాలికలకు, సరస్వతి, రాధాకృష్ణుల రజతవిగ్రహాలను బహూకరించారు.

—:o:—

వివాహం

ఒంగోలు, డిసెంబర్ 21—డాక్టర్ ఎస్. ప్రకాశరావు తమ జ్యేష్ఠ పుత్రిక చి. సౌ. కాంతి,చి. ధర్మారావు(ఎం. టెక్.)(కె. శాంతారావుగారకుమారుడు) కు లగ్న 17 వ తేదీ ఉదయం రేడియో రిక్రియేషను క్లబ్‌లో వైభవంగా వివాహం జరిపారు.

రాష్ట్రమంతటనే అనేక ప్రాంతాలనుంచి రాజకీయ నేతలు ప్రముఖులు, అనేక మంది అధికారులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

బొబ్బిలి తాలూకా ఉద్యోగుల ధారణ

బొబ్బిలి,డిసెంబర్ 21—బొబ్బిలి తాలూకా వివిధ ఉద్యోగుల యూనియన్‌లు, అసోసియేషన్ సంయుక్త కార్యాచరణ సంఘం ఆధ్వర్యాన, 19వ తేదీన ఉద్యోగుల ధారణ ప్రదర్శన రోజుగా జరుపబడింది.

400 మందికిపైగా ఉద్యోగులు ప్రధాన వీధుల్లో పెద్దగా నినాదాలు చేస్తూ ప్రదర్శన జరిపారు. శ్రీ ఎ. రామలింగస్వామి అధ్యక్షతన ఒక బహిరంగ సభజరిగింది.

శ్రీ ఎ. బి. ఎస్. శర్మ ఉద్యోగుల కనీస కోర్కెలను వివరిస్తూ వుపన్యసించారు. శ్రీ ఎ. చంద్రమౌళి, శ్రీ వి. ప్రసాదరావు కూడా ఉద్యోగుల కోర్కెలను బలపరుస్తూ మాట్లాడారు.

పే కమీషన్ నివేదిక రద్దు చేయాలనీ పే కమీషన్‌ను తొలగించాలనీ, కేంద్రంతో సమానంగా కరువు భత్యం ఇవ్వాలనీ, విద్యా సాంఘిక సంక్షేమ శాఖల గ్రాంట్లలో 10 శాతం కోతలేకుండా చేయాలనీ, రిట్రెంచిచేసిన ఉద్యోగులందరినీ తిరిగి ఉద్యోగాలలో చేర్చుకోవాలనీ 5 తీర్మానాలు ఆమోదించారు.

తీర్మానాలను తాలూకా ఎన్. జి. ఓ. సంఘం అధ్యక్షుడు శ్రీ టి. రామలింగం ప్రతిపాదించగా. ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

విద్యుచ్ఛక్తి పనివారుగా నటిస్తూ మీటర్లు పాడుచేసే వ్యక్తులు

కాకినాడలో నిర్యాదులు

కాకినాడ, డిశంబరు 21—కాకినాడ పట్టణంలో విద్యుచ్ఛక్తి పనివారుల పరమ్మతులకు, విద్యుచ్ఛక్తి ఉద్యోగులవలె నటిస్తూ కొందరు వ్యక్తులు ఇండ్లలోను, పేటలలోను బగిసి చెప్తున్నట్టు నటిస్తూ వారికి పైకము ఇవ్వవలయెడల, మీటరు, తదితర వస్తువులను పాడు చేస్తూన్నట్టు తెలియవచ్చినది. ఈ పండగ సమయాన కాకినాడ పట్టణ అసిస్టెంటు ఇంజినీరు శ్రీ వరదరావుకు కలుసుకోగా, విద్యుచ్ఛక్తి శాఖ అప్పుటుడోర్ సిబ్బందికి కోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి, శ్రీ జయేంద్రస్వామితోను, పరివార సమేతంగా, రేపల్లెకు విచ్చేశారు. శ్రీస్వామివారికి పూర్ణకుంభ, కుంభహారతులతో, రేపల్లె పుర పాలకసంఘ అధ్యక్షులు తదితర ప్రముఖులు ఘనంగా స్వాగతమిచ్చారు.

శ్రీ స్వామివారు ఉదయమునకుపూర్వమే ధనుర్మాసపూజలు కావించారు. భక్తులకు ఆశీర్వాదతీర్థ ప్రసాదాలిచ్చి ఆధ్యాత్మికతత్వమును గూర్చి బోధిస్తున్నారు. (స్వ. వి)

డై అమోనియా సల్ఫేట్ పంపిణీ

గుంటూరు జిల్లా మార్కెటింగ్ సొసైటి అధికారి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, డిసెంబర్ 23 : గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీవారు ఈ ఏడాది జూన్ 1వ తేదీనుంచి నవంబర్ 31వ తేదీనాటికి రైతులకు రు. 2.86కోట్ల విలువగల 50,980 మెట్రికు టన్నుల రసాయనిక ఎరువులు విక్రయించారు. సొసైటి ప్రత్యేకాధికారి, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ అయిన శ్రీ పి. వి. కృష్ణారెడ్డి ఈ విషయం నేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

రు. 1.65 కోట్ల విలువగల 20,906 మెట్రికు టన్నుల బియ్యాన్ని సొసైటీవారు వినియోగదారులకు సరఫరా చేశారని శ్రీ కృష్ణారెడ్డి చెప్పారు. వ్యవసాయదారులకు రు. 2,76,109లు విలువగల క్రిమిసంహారక మందులు పంపిణీ చేశారు. రైతులకు పంపిణీ చేయడానికై 7031 మెట్రికు టన్నుల డై అమ్మోనియం సల్ఫేట్ అందినట్లు ఆయన పేర్కొన్నారు. అవరాలు, వేరుశనగ, పత్తి గ్రామంపైర్లకు ఈ మందు బాగా పనిచేస్తుందని ఆయన చెప్పారు. మంచి రాబడికోసం డైఅమోనియం సల్ఫేట్ వినియోగించవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. జిల్లాలో ఎరువుల కొరత లేదనీ, తమవద్ద ఎరువులు పుష్కలంగా వున్నాయనీ చెప్పారు.

శ్రీ వై. తిరుపతయ్య మృతి

గుంటూరు, డిసెంబర్ 19 : స్థానిక పురపాలక సంఘం సభ్యుడు శ్రీ యంగలసెట్టి తిరుపతయ్య నేటి ఉదయం ఇక్కడ తమ స్వగృహంలో మరణించారు. ఆయన వయస్సు 62 సంవత్సరాలు. శ్రీ తిరుపతయ్య శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యులుగా వున్నారు. జిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షులు. ఆయనకు ఒక కుమారుడు, కుమార్తె కలరు.

శ్రీ కంచి శంకరులకు రేపల్లెలో ఘన స్వాగతం

రేపల్లె, డిసెంబరు 19 : శ్రీ కంచి కామకోటి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య స్వామి, శ్రీ జయేంద్రస్వామితోను, పరివార సమేతంగా, రేపల్లెకు విచ్చేశారు. శ్రీస్వామివారికి పూర్ణకుంభ, కుంభహారతులతో, రేపల్లె పుర పాలకసంఘ అధ్యక్షులు తదితర ప్రముఖులు ఘనంగా స్వాగతమిచ్చారు.

శ్రీ స్వామివారు ఉదయమునకుపూర్వమే ధనుర్మాసపూజలు కావించారు. భక్తులకు ఆశీర్వాదతీర్థ ప్రసాదాలిచ్చి ఆధ్యాత్మికతత్వమును గూర్చి బోధిస్తున్నారు. (స్వ. వి)

* * ఆకాశవాణి * *

[వెలుగులో వార్తలు ఉ॥7: మ॥ 1 50: సా॥ 7 రంగంలో వార్తలు. ఉ॥ 8. మ॥ 1-30: సా॥ 6: రా॥9]

మంగళవారం, డిసెంబర్ 26

హైదరాబాద్ —ఎ

405.4 మీ

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 7.15 విజయవాడవలె 7.45 సూక్తి సుధాలహరి

మ.12.30కార్మికుల కార్యక్రమం 1.00 వనితాలోకం 1.40 చిత్రగీతం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.25 సాయంత్ర ప్రకటనలు 6.30 గ్రామజగత్తు రేడియో గోష్ఠి 7.15 నెలరాబాట 7.30 శాంతి సౌధ 8.00 సంగీతోత్సవము 9.15 భీష్మబంధి లేదే 9.30 సంగీతోత్సవము 10.10 జనగణమన

హైదరాబాద్ -బి

కడప 1.00.3 మీ
విశాఖపట్నం 322.4 మీ
సా. 5.55 నుండి రా. 10.40 వరకు

[illegible] మీ

మ. 2.00 జ్యోత్స్న భళే 2.20 వాడి [illegible] 2.40 [illegible] కార్యక్రమం

రా. 8.00 మరాటి [illegible] 8.40 గాత్రం 9.00 చిత్ర పదేసే 10.00 జనగణమన.

విజయవాడ

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తి సుధాలహరి 7.15 నెలవు 7.45 సంగీత కచ్చేరి

మ. 1.30 కార్మికుల కార్యక్రమం

సా. 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 ప్రజా సేవా నిరతి 6.30 సంగీతం 7.15 పంటసీమలు 7.45 రేడియో వార్తావాహిని 8.00 లలిత సంగీతం 8.15 రాజకీయ స్వాతంత్ర్యం 8.30 భీష్మబంధి లేదే 8.40 ప్రత్యేక సంగీత సంగీత 9.30 సంగీతోత్సవము 10.35 జనగణమన.

మద్రాసు —ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత స్మృతం 7.30 గాత్రం 8.45 వీణ మంజరి 9.15 వీణ 9.45 గాత్రం 10.30 సంగీతం

మ. 12.30 గాత్రం 1.00 స్త్రీల కార్యక్రమం 1.30 వాద్యగోష్ఠి 1.40 గాత్రం

సా. 5.30 వీణ 6.15 సంగీతోత్సవము 6.00 సంగీతోత్సవము 9.15 వాద్య సంగీతం 9.30 సంగీతోత్సవం 1.00 జనగణమన.

టిబెట్ పై ఒప్పందాన్ని భారత్ గౌరవిస్తుంది

స్వరణ్ సింగ్ ప్రకటన: భారత ప్రభుత్వ అంతర్జాతీయ విధానం: లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, డిసెంబరు 23:

అంతర్జాతీయ జలాలలో సౌకర్యానికి హక్కు పరిరక్షణ పట్ల మన ఆర్థిక వ్యవస్థకు అతి ముఖ్యమైన సూయజ్ కాలువను సౌకర్యానికి తెరిచి పడేటట్లు భారతీకు ఆసక్తి వున్నదని రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు. టిబెట్ పై ఒప్పందాన్ని మనం గౌరవించగలమని ఆయన స్పష్టం చేశారు.

అంతర్జాతీయ వ్యవహారాలపై అయిదు గంటలసేపు జరిగిన చర్చకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, ఛత్రతా పండితో పై విషయంపై చర్చ జరిగినప్పుడు అంతర్జాతీయ జల మార్గాలను అన్ని దేశాల నౌకలూ నిరాటంకంగా వినియోగించుకోవడానికి అనుకూలమైన వ్యక్తమయినదని చెప్పారు.

మండలి చేసిన తీర్మానం స్పష్టంగా వున్నందువల్ల, సమితి ప్రతినిధి చేపట్టే చర్చలకు పోని కల్గించే విధంగా తాను వ్యవహరించదలచుకోలేదన్నారు.

ఇజ్రేలీ పట్ల భారత్ తన వైఖరి ఉపసంహరించినట్లన్న వాదాన్ని ఆయన తిరస్కరిస్తూ, ఇజ్రేలీతో సహా అన్ని దేశాల సర్వసత్తాక ప్రతిపత్తిని, సమగ్రతను పరిరక్షించడంలో భారత్ ఆసక్తిని కలిగివున్నదని ఆయన చెప్పారు. భారత్ ఇజ్రేలీ వ్యతిరేక విధానాలను అవలంబించినదనడం సరికాదన్నారు.

పశ్చిమాసియాను గురించి ఆయన ప్రస్తావిస్తూ దురాక్రమణకు వ్యతిరేకంగా భారత్ వ్యాఖ్యానాలను వినిపించినప్పుడు భారతీ పత్రికలు ఆరబలు ప్రశంసించారని ఆయన అన్నారు.

శ్రీ సోంధి: అది జాతికి తలవంపులుతెచ్చే పాటి.

శ్రీ స్వరణ్‌సింగ్: ఒక దేశం భూభాగాన్ని మరొక దేశం కబళించడం గౌరవప్రదమైన విషయంగా భావించే సభ్యులు వున్నారు. ఇది ఆశ్చర్యపడదగిన విషయం.

తాను ఆరబ్ భూభాగాలను ఆక్రమించుకొన్నట్టు ఇజ్రేలు ఒప్పుకొన్నదని పిటిషనరీ చేయబోవని కూడా ప్రకటించిందని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. "దీనికంటే పట్టి దురాక్రమణ ఇంకోటి వుంటుందా?" శ్రీ సోందివంటే విమర్శలేవో ఇజ్రేలీ దురాక్రమణ ద్వారా సాధించుకొన్న ప్రయోజనాలను అనుభవించాలని కోరుతున్నారు.

శ్రీ సోంధి—ఇజ్రేలీ సమస్యపై జలంధర్‌నుంచి వచ్చిన ఎన్నికల్లో పోటీ చేయండి!

శ్రీ స్వరణ్‌సింగ్—జలంధర్‌నుంచి వచ్చిన ఎన్నికల్లో నేను పోటీ చేశాను. కాగా జలంధర్‌కు చెందిన పై సభ్యులు ఢిల్లీనుంచి ఎన్నికల్లో నిలబడవలసివచ్చింది!

ఇజ్రేలీ సమస్యపై ప్రజాభిప్రాయం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నదని శ్రీ వసానీ చెప్పగా, దురాక్రమణ ద్వారా పొందిన అన్ని భూభాగాలను ఆయా దేశాలవారికి ఇప్పించాలన్న విషయానికి ప్రజాభిప్రాయం అనుకూలంగా వున్నదని తమకు తెలుసునని శ్రీ స్వరణ్‌సింగ్ జవాబిచ్చారు.

అంతర్జాతీయ జలమార్గాలు, పశ్చిమాసియా దేశాల సర్వసత్తాక ప్రతిపత్తి, సమగ్రత దురాక్రమణ ఉపసంహరణ మొదలైన అంశాలన్నీ కూడా శ్రీ వసానీకి పంచి సంబంధాలు వున్న దేశాలు ఆమోదించిన తీర్మానంలో భాగాలేనని ఆయన చెప్పారు. తాను ఇప్పుడు చెబుతున్న దానిలో కొత్త విషయమేమీ లేదన్నారు.

సంధులు, ఒప్పందాలు గురించి ప్రస్తావిస్తూ వీటిని రద్దుచేసుకోవడం ద్వారా ఏ ప్రభుత్వమూ ప్రయోజనం పొందలేదు. నెహ్రూ—లియాకత్ ఒప్పందం తాష్కెంట్ ఒప్పందమంటి వాటిని....అని శ్రీ స్వరణ్‌సింగ్ చెబుతుండగా, "శిదా రాజ భరణాలంటే?" అని శ్రీ వసానీ మధ్యలో అడ్డు పడ్డారు.

శ్రీ స్వరణ్‌సింగ్: అంతరంగిక ఒప్పందాలను గౌరవించి, అంతర్జాతీయ ఒప్పందాలను త్యజించాలని సభ్యులు కోరుతున్నారా? ఈ పిల్ల మంటు ఈ ఒప్పందాలన్నిటిని గౌరవించవలసి వున్నది.

శ్రీ సోంధి:—అదిజాతీయ ప్రజాజీవనాల దృష్టిలో కాదు.

శ్రీ వాడిపాయ్:—1954 ఒప్పందం గురించిన టిబెట్ వ్యక్తిత్వాన్ని చైనా ధ్వంసం చేయలేదా? శ్రీ స్వరణ్‌సింగ్: జనరల్ పాలక్ శ్రేణిని నిర్వహించడానికి జరిగిన చర్చలలో చైనీయులు పాల్గొనడంవంటి చారిత్రక కారణాలను పత్రాలను పరిశీలించినందుకు టిబెట్‌లో చైనా స్థానాన్ని గురించడం జరిగింది. చైనాతో పోరాటం వచ్చినందువల్ల, లేదా ఒప్పందంలోని ఒకటి, రెండు క్లాజులను చైనా గౌరవించనందువల్ల ఆ ఒప్పందాన్ని భారతీ ఇప్పుడు కాలదన్ని గలదా? ఇప్పటి ఎలా వున్నా టిబెట్ విషయంలో భారత్ విధానంలో ఏలాంటి హెచ్చుతగ్గులు లేవు. దలైలామాను నవన ప్రభుత్వాధినేతగా మనం గుర్తించలేదు.

దానిపై జనసంఘ సభ్యులు పెద్ద ఎత్తున గొడవ చేశారు. శ్రీ స్వరణ్‌సింగ్ టిబెట్ ప్రతిపత్తి అని శ్రీ సోంధి అరిచారు. దలైలామాను ఆయన హింసిస్తున్నారన్నారు.

శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిచ్చిన తర్వాత అంతర్జాతీయ విధానాన్ని లోక్‌సభ 156—69 ఓట్లలో ఆమోదించింది.

ఇటీవల మాస్కోలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వ్యతిరేకిస్తూ శ్రీ వసానీ ప్రతిపాదించిన ప్రత్యామ్నాయ తీర్మానాన్ని సభ్యులు 149—51 ఓట్లతో త్రోసివుచ్చారు.

[illegible]

కుదుర్చుకొన్న ఒప్పందాన్ని తిరుగదోడాలంటూ శ్రీ వసానీ ప్రతిపాదించిన సంకల్ప తీర్మానాన్ని కూడా సభలో సమాధానాలు పోయిన తర్వాత సభ్యులు తిరస్కరించారు.

నాథ్‌పాయ్ విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23- లోకసభలో నేడు ప్రభుత్వ విదేశాంగ విధానం సభ్యుల తీవ్ర విమర్శకు గురి అయింది. సంయుక్త ప్రకటనలను ఆయుధాలు చేయడం, విదేశాలలో పర్యటించడం, విదేశీ ప్రభుత్వ నాయకులకు స్వాగత మివ్వడం, నేడు విదేశీ విధానం స్వరూపంగా వున్నదని పి. ఎస్. పి. సభ్యుడు శ్రీ నాథ్‌పాయ్ తీవ్రంగా విమర్శించారు.

అంతర్జాతీయ పరిస్థితులపై చర్చను తరిగి ఉపక్రమిస్తూ శ్రీ నాథ్‌పాయ్, విదేశాంగ మంత్రిత్వ శాఖ, పార్టు టైమ్ జాబ్ స్థాయికి దిగజార్చబడినందుకు చింతిస్తున్నామన్నారు.

ప్రధానమంత్రి లేదా ఇతర చిరకాలపు కార్యభారాలతోపాటు, విదేశాంగ శాఖ నిర్వహణను కూడా ఇంకా కొనసాగించే సూచనలు కనబడుతున్నవని ఈ శాఖ అంత స్పష్టమైనదా లని ఆయన ప్రశ్నించారు.

రాయబారులను నియమించటంలో అనేక అవకతవకలను గురించి ఆయన ఫిర్యాదు చేశారు.

ఒక ఉదాహరణంగా చెప్తూ ఒక దేశానికి రాయబారిని ఆయనకు అర్హతలున్నప్పటికీ ఆ దేశ చరిత్ర, పరిస్థితులలో ఆయనకు నిష్ణాతుడనిగాని నియమించడం జరుగలేదని ఆయన సరిదిద్దుటకు ఆ దేశంలో రాయబార భవనంలోని స్వాగత మందిరం నచ్చనందువలన ఆ రాయబారిని ఆదేశానికి నియమించడం జరిగిందని, ఇది చాలా చింతించదగినపరిస్థితి అని శ్రీ నాథ్‌పాయ్ నిరాశంగా విమర్శించారు.

ప్రధానమంత్రిగాని, ఒక ఇతర ప్రభుత్వ నాయకులుగాని అమెరికా రక్షాలు సందర్శించి నప్పుడు, కేవలం స్వాగత సత్కారంతో సంతృప్తి చెందినట్లయితే అది సమాజవ్యవస్థ ప్రతిపదికపై భారతదేశం అభివృద్ధి పథాలను అడ్డుకున్నట్లు ఎరుకపరచటం జరగటం లేదని రష్యాతో మన సంబంధాలు, అమెరికాకు అనుకూలం కల్గించే విధంగాను, అమెరికాతో మన సంబంధాలు రష్యాకు సంతోషం కల్గ జేసేట్టుగానూ వుంటు న్నదని ఆయన ఫిర్యాదుగా విమర్శ చేశారు.

పాకిస్తాన్ పట్ల సోవియట్ వైఖరిలో వచ్చిన మార్పు ప్రభుత్వం గుర్తించిందా అని అడిగారు. ఆ దేశం పాకిస్తాన్‌కు, భారతీతో సమానంగానే వ్యవహరించటం ఆరంభించింది అని ఆయన అన్నారు. ఇటీవల ఒక రష్యన్ పౌరుడు ఆశ్రయం కోరటం విషయం ప్రస్తావించి, ఆ వ్యక్తి ఇక్కడ ఉండాలని కోరే పక్షంలో, ప్రభుత్వం ఏ దేశానికయినా వప్పంకల్పుతుందేమో అని శంకతో ఆశ్రయం ఇవ్వటానికి ఆటంకాలు కల్గించరాదు అని చెప్పారు.

లోక్‌సభ సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, డిశంబరు 23: పార్లమెంటు లోక్‌సభ నేడు తృతీయ సమావేశం ఇవాళ తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మారిషస్ ప్రధాని శ్రీ ఎస్. రామ్‌గులాంకు తమకు 13వ తేదీన విందు చేసినప్పటి ఫోటో ఉపప్రధాని శ్రీ దేశాయి, లోకసభాపతి శ్రీ సంజీవరెడ్డి మొదలయిన వారు ఈ విందులో పాల్గొన్నారు.

లారీతో కారు ఢీ ఇద్దరి మృతి

హైదరాబాద్-విజయవాడ రోడ్డులో సంఘటన

హైదరాబాద్ డిసెంబర్ 23—హైదరాబాద్—విజయవాడ రోడ్డులో నూతన పెరి మార్కెట్ లో వున్న చెరువుకట్టపై నేడు అంబాసిడర్ కారు ఒక లారీతో ఢీ కొనడంతో కారులోని వారిలో ఇద్దరు మరణించారు. నల్గురు గాయపడ్డారు.

మరణించిన వారిలో కారు డ్రైవరూ వున్నారు. గాయపడిన వారిని ఆసుపత్రిలో చేర్చారు. (యు. ఎన్. ఐ.)

శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాదు, డిసెంబరు 20: రాష్ట్ర ప్రభుత్వ పబ్లిసిటీ శాఖ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు 24 సాయంత్రం ఇక్కడి నుంచి బయలుదేరి, బెంగుళూరు వెళ్ళి రాత్రి తిరిగి వస్తారు.

డిసెంబరు 26వ శుక్రవారి నుంచి బయలు దేరి టాన్సుంపూడి, బాపట్ల, పేరాల వెడతారు. 26వ సాయంత్రం, కనగాల, పూలేపల్లి, చేబ్రోలు మీదుగా ఆ రాత్రికి విజయవాడ చేరుతారు.

బెంగాల్ ప్రదర్శనలపై పోలీసు కాల్పులు

ముగ్గురికి గాయాలు: ముగ్గురు ఎం.ఎల్.ఎ లతో సహా పలువురి అరెస్టు

కలకత్తా, డిసెంబరు 23:

ఘెరావ్ మంత్రివర్గానికి వ్యతిరేకంగా ఎన్నికయిన బెంగాల్‌లో రాష్ట్రవ్యాప్తంగా యునైటెడ్ ఫ్రంట్ నిర్వహిస్తున్న జాతీయోల్లంఘనం ఉద్యమంలో అరవరోజు, చివరిరోజూ నేడు ప్రదర్శనలు దౌర్జన్యదర్యలకు దిగినప్పుడు పోలీసులు 10 రౌండ్లు కాల్చారు.

హౌరాలో పోలీసులు 8 రౌండ్లు కాల్చారు: ముగ్గురికి గాయాలు తగిలాయి. కంకర్‌తో పోలీసులు ఎనిమిది రౌండ్లు కాల్చారు. ఇద్దరికి గాయాలు తగిలాయి. కంకర్‌లో ఒక పోలీసు కాల్పులు జరిపినట్టు తెలియదు.

హౌరాలో ఒక సింగిల్ డెకు బసుకు, ఒక కర్రతో ఒక డబుల్ డెకు బసుకు దుండగులు నిప్పుపెట్టారు. హౌరాలో బస్సులు చప్పుళ్ళో దగ్ధమైన సమయం పరిగెడుతూ, కంకర్‌తో బస్సులు ఆట్టిసమయం కలుగలేదు. పై సంఘటనలలో హౌరాలో సుమారు 100 మందిని కలకత్తాలో 22 మందిని పోలీసులు అరెస్టు చేశారు.

ఉపర్యక్ష మూకలను చెదర గొట్టటానికి పోలీసులు పలుసార్లు బెల్లాలు ఝుళిపించారు. లాఠీ సాల్లు భాష్పవాయువు ప్రయోగం అవసరమైంది. పోలీసులపై దుండగులు రాళ్ళు, మండు గుండుసామగ్రి, బాంబులు నిరిగిట్టు పోలీసు వర్గాలవారు పేర్కొంటున్నారు.

నేటి అల్లర్లలో 10 మంది పోలీసులు ముగ్గురు జాతీయ స్వచ్ఛంద సేవాదళ సభ్యులు గాయపడ్డారు.

ముగురు ఎం. ఎల్. ఎ. ల అరెసు

నిప్పు—జ్వాలను ఉత్పన్నం చేసి కలకత్తాలో ముగ్గురు శాసన సభ్యులతో సహా 285 మంది స్వచ్ఛంద సేవకులు నేడు అరెస్టు అయ్యారు. అరెస్టయిన వారిలో శ్రీ దిలీప్ సర్కార్ (ఎం. ఎల్. ఎ.—సూబ్ మంత్రి) డాక్టర్ ఘనీ (ఎం. ఎల్. ఎ.) శ్రీ అనుకూల్ మజుందార్ (ఎం. ఎల్. ఎ.), శ్రీ సుధీర్ బందారి (ఎం. ఎల్. ఎ.) వున్నారు.

నేడు జరిగిన సంఘటనలలో దాదాపు పాతికమంది అత్యంత తీవ్రమైనవని శ్రీ సేన్ చెప్పారు. ఇళ్ళల్లో ప్రాంతాలలో ఒక పెద్దగుండు శబ్దంతో బాంబులతో పోలీసు బృందంపై దాడి జరిపింది. సంఘటన చెదర గొట్టటానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినా ఫలితం లేకపోయింది. పోలీసు అధికారికి తీవ్రంగా గాయాలు తగలగానే పోలీసులు రెండు రౌండ్లను కాల్చారు. కాల్పులలో ఎవరైనా పడిపోయారో లేదో యింకా తెలియదు అని శ్రీ సేన్ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో మధ్యంతరపు ఎన్నిక

ఘూపేష్‌గుప్తా ప్రతిపాదనకు రాజ్యసభ తిరస్కృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23—పశ్చిమ బంగాలలో ఘోష్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసి మధ్యంతరపు ఎన్నికలను జరపాలంటూ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఘూపేష్‌గుప్తా, చేసిన నిన్నటి రాజ్యసభ నేడు తిరస్కరించింది.

శ్రీ గుప్తా ప్రతిపాదించిన తీర్మానంపై సభలో మూడు గంటల సేపు చర్చ జరిగింది. వ్యవసాయ మంత్రి శ్రీ సి. సి. జాన్ సభ్యులు జవాబిస్తూ ఘోష్ మంత్రివర్గం వ్యయోపయోగంగా నిర్వాటంలో ప్రభుత్వమని, ఆ విషయాన్ని భారత ప్రభుత్వమూ, తమూ కూడా గుర్తించినట్లు అన్నారు.

పశ్చిమ బెంగాల్ శాసన సభపై ఆ తీర్పు ద్వారా, ప్రజా ప్రతినిధులు తమ అభిప్రాయాలను ప్రకటించుకుండా చేశారని ఆయన అన్నారు.

వాణిజ్యంలో 50% టారిఫ్‌రేటు తగింపు

భారత్, యుగోస్లావియా యు ఎ. ఆర్ ల ఒప్పందం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 23—తమ తమ దేశాల పరస్పర వాణిజ్యం, ఎగుమతి రంగాలలో 500 రకాలకు పైగా సరకులపై 50 శాతం టారిఫ్ సుంకాన్ని తగ్గించుకొనాలని భారత్, యుగోస్లావియా, యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్‌కు చేశాలు నిర్ణయించాయి.

అయితే సరకుల రకాలపాటు అమలులో వుండగల ఈ ఒప్పందంపై నేడు మూడు దేశాల ప్రతినిధులు సంతకం చేశారు. ఈ ఒప్పందం 1968 ఏప్రిల్ ఒకటినుండి అమలులోకి వస్తుంది.

కాశ్మీర్, వియత్నాం సమస్యలపై జాన్సన్, అయూబ్ చర్చలు

వాషింగ్టన్, డిసెంబర్ 23— అమెరికా అధ్యక్షుడు జాన్సన్ నేడు కరాచీలో ఆగి, పసిఫిక్ యాత్రలో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్‌తో చర్చలు జరిపారని గోవియట్ వార్తా సంస్థ టాస్ వెల్లడించింది.

అధ్యక్షుడు జాన్సన్ కరాచీలో కొంతసేపు ఆగిన విమానం అక్కడనుంచి బయల్దేరి వెళారు. అయూబ్ ఖాన్ తో పోలీసులు కాపలాలో వారిలో ఇద్దరు సమావేశమైనారు. ఇద్దరు అధ్యక్షులు కాశ్మీర్ సమస్యను ప్రత్యేక ప్రాధాన్యాన్ని యిస్తూ భారత్—పాకిస్తాన్ సంబంధాలను గురించి, అమెరికా—పాకిస్తాన్ సంబంధాలను గురించి, వియత్నాం సమస్య గురించి చర్చలు జరిపారని భావిస్తున్నారు.

పాకిస్తాన్ విదేశాంగ మంత్రి పీర్జాదా, జాన్సన్ ప్రత్యేక సంప్రదాయాలు ఆర్థిక రోబర్ట్‌లు సమావేశం జరిపారు.

పోప్‌పాల్‌తో చర్చలకు జాన్సన్ సిద్ధం

రోమ్, డిసెంబర్ 23— అధ్యక్షుడు జాన్సన్ నేడు రాత్రి ఇక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో దిగగానే శ్రీ జాన్సన్ విలేకరులతో మాట్లాడుతూ వియత్నాంలో శాంతి సాధనపై తాను పోప్‌పాల్‌తో చర్చలు జరుపగలనని పేర్కొన్నారు.

సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్

వేదాంతం సత్యనారాయణ శర్మకు లభ్యం

న్యూఢిల్లీ, డిసెంబరు 23: 1967 సంవత్సరానికి సంగీతం, నృత్యం, నాటకరంగాలలో 8 మంది విద్వాంసులు ఫెలోషిప్‌లను 10 మందికి అకాడమీ బహుమతులను సంగీత నాటక అకాడమీ నేడు ప్రకటించింది.

ఫెలోషిప్‌లు పొందిన వారిలో శ్రీ వేదాంతం సత్యనారాయణశర్మ, శ్రీమతి రుక్మిణీదేవి అరుండేల్, శ్రీశంభు మహారాజ్, గురుకుంజుకురూప్, శ్రీ జదేశులాం లలితాన్, శ్రీ సంగీత సభ్యమ్యాల అయ్యర్ (వాద్యసంగీతం) వున్నారు.

పంచదార విడుదల

న్యూఢిల్లీ, డిసెంబర్ 23— రాష్ట్ర ప్రభుత్వాలకు లక్ష టన్నుల చొప్పున పంచదార జరిగే పంపిణీదారులు, చక్కెర పరిశ్రమలకి 66 వేల టన్నుల పంచదారను ఫ్యాక్టరీలనుంచి విడుదల చేస్తూ కేంద్రం ఉత్తర్వు జారీ చేసింది.

పై 1967 డిసెంబర్ 23 వ తేదీనుండి నెల రోజులపాటు ఈ నిబంధన వర్తిస్తుందని అధికారులు పేర్కొన్నారు. పంపిణీదారులు ఆ పంచదారను ఎగుమతి చేయడం ఒక ప్రకటనలో నేడు పేర్కొన్నారు.

జేడ్ వ్యవహారంపై భారతప్రభుత్వం వైఖరి

న్యూఢిల్లీ, డిసెంబరు 23— యునైటెడ్ కింగ్డమ్ లోని ఇండియా హైకమిషనర్ కార్యాలయంలో జరిగిన సంఘటనపై ఆ దేశం ప్రభుత్వం పునరుద్ఘాటించినట్లు తెలియవచ్చింది.

ఏదేశంగ శాఖ అధికారులకు అమెరికా రాయబార కార్యాలయాధికారులకు మధ్య నేడు జరిగిన చర్చలలో భారత ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేయడం జరిగింది.

బిర్లా సంస్థలపై విచారణకు యంత్రాంగం: కేంద్రం యోచన

రాజ్యసభలో ఫకరుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిశంబరు 23: బిర్లాసంస్థలపై వచ్చిన ఆరోపణలలో కొన్నింటిపై విచారణ జరుపటానికి ఒకయంత్రాంగాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ప్రభుత్వం భావిస్తున్నదని దీనిపై ఇప్పటి పరిశీలన జరుగుతున్నదని పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు రాజ్య సభలో ప్రకటించారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ చంద్రశేఖర్ బిర్లా సంస్థల అక్రమాలపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి సమర్పించిన రెండు పత్రాలపై ఒక ప్రకటన చేస్తూ శ్రీ అహ్మద్ పై అంశాన్ని పేర్కొన్నారు.

బిర్లా సంస్థలపై విచారణకు పూర్తి విచారణ సంస్థాన్ని నియమించాలన్న అన్ని వర్గాల కోర్కెలను శ్రీ అహ్మదీ తిరస్కరించారు.

బిర్లా సంస్థలపై వచ్చిన ఆరోపణలలో ఆధారం వున్నదని బుజువులుంగా అంశాల విషయంపై ఆయా అధికారులు తగు చర్యలు పైకొనగలరని శ్రీ అహ్మద్ పేర్కొన్నారు.

బిర్లా సంస్థలపై దర్యాప్తు జరిపితే కొంత మంది కేంద్ర కాబినెట్ మంత్రులు రాలేనామా చేయగలరని తెలియచేసినందుకులేనే పూర్తి వివరాలను ప్రభుత్వానికిస్తాం కేవలం కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మోహన్‌ధారియా చేసిన ఆరోపణను శ్రీ అహ్మదీ తిరస్కరించారు.

బిర్లాలపై తీసుకోవలసిన చర్య గురించి తాము ఒక ప్రకటన చేయగలమని యిచ్చిన [illegible] పై ప్రకటన చేశారు.

బిర్లాలపై నేరం బుజువు అయితే వారిని అరెస్టు చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎ. పి. తాలుకు, జనసంఘ్ సభ్యుడు శ్రీ భూపేష్‌గుప్తా, కోరారు. చట్టంద్వారా సమర్థ ప్రభుత్వం ఏమని అరెస్టు చేయజాలదని శ్రీ అహ్మదీ పేర్కొన్నారు.

గ్వాలియర్ రాజమాతతో 80 లక్షల రూపాయల మొత్తం ఒక వ్యాపార ఒప్పందాన్ని శ్రీ చవాన్ బాబమరిది ఒకరు కుదుర్చుకున్నారని వ్యక్తంగా సభ్యుడు శ్రీ లోకనాథ్ మిశ్రా ఆరోపించగా శ్రీ అహ్మదీ దానిని తీవ్రంగా నిరసిస్తూ పూర్తిగా నోటీసులు యివ్వకుండా మంత్రులపై ఎట్టి ఆరోపణలు చేయరాదు అని అన్నారు.

దేశపారిశ్రామిక పురోగతికి బిర్లా సంస్థలు ఎంతో కృషి చేశాయని, వారు లక్షలాది ప్రజలకు ఉద్యోగావకాశాలు కల్పించారని, అటువంటి సంస్థలపై ప్రభుత్వం ఏ ఒక్క చర్యలలోనో వ్యవహరించరాదని శ్రీ జగజీవన్‌రామ్(రా) అన్నారు. ప్రభుత్వం అన్యాయం ఎన్నటికీ వ్యవహరించదని శ్రీ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు.

బిర్లాలపై వచ్చిన ఆరోపణలలో అరిటంటిపై పై ఆయా శాఖలద్వారా చర్య పైకొనబడు తున్నట్లు తమ ప్రకటనలో శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మదీ పేర్కొన్నారు.

అన్నాడురై ఢిల్లీ పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, డిసెంబరు 23 — రాష్ట్ర వార్షిక ప్రణాళికపై చర్చలు జరుపడానికి రేపు సోమవారంనాడు ఢిల్లీ వెళ్ళవలసి వున్న మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా తమ పర్యటనను డిసెంబర్ 27కు వాయిదాపడు కున్నారు.

పంచసూత్ర పథకం

ఇందిరాగాంధీ ప్రకటన

కలకత్తా, డిసెంబరు 23: పశ్చిమ బెంగాల్‌లోని ప్రజల సమస్యలు రాష్ట్రాంగ ప్రభుత్వం లోనికి తీసుకోవడానికి ఒక మార్గం కనుగొనాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కోరినట్టు పేర్కొన్నారు.

పరిస్థితి మార్పుకు ఏ రూపంలో వుండబోతే యిరువైపుల ఒప్పందం కాకపోయినా శ్రీమతి గాంధీ పత్రికలకు పేర్కొన్నారు.

పశ్చిమబెంగాల్‌లో డా. ఘోష్ మంత్రివర్గంలో కాంగ్రెసు సభ్యులు చేరబోతున్నారని వచ్చిన వదంతులు ప్రశ్నించగా ఆ విషయం తనకేమీ తెలియదని ప్రధాని అన్నారు.

ఈ విషయమై కాంగ్రెసులోని సిండికేట్ నాయకులు చర్చిస్తున్నారని ప్రచురించారని అడిగారు. ప్రశ్నించగా ఆ విషయం తనకేమీ తెలియదని ప్రధాని అన్నారు.

ఇది పరిస్థితి లాగా కాకుండాయిప్పుడు పశ్చిమబెంగాల్‌లో ఎంపికకు పిల్చారు అని ఒక విలేకరి ప్రశ్నించగా దాని పని సమయం కలిసి వస్తుందని శ్రీమతిగాంధీ చెప్పారు.

పశ్చిమ బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధింపు జరుగనున్నదా అని ఒక విలేకరి ప్రశ్నించగా అట్టి సమాచారం ఏమీ తమకు అందలేదని ప్రధాని అన్నారు.

నల్లజెండాల ప్రదర్శన

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడిక్కడకు వచ్చినప్పుడు సుమారు 150 మంది నల్లజెండాల ప్రదర్శన జరిపి ప్రధాని, పశ్చిమ బెంగాల్ గవర్నర్ తిరిగి వెళ్ళిపోవాలని నినాదాలు చేశారు.

వారు పత్రాలు పంపిణీ చేసిన యీ ప్రదర్శనలో పాల్గొన్నవారు యువకులు కాలేజి విద్యార్థులు అని తెలియచేస్తున్నారు.

వాణిజ్యంలో 50% టారిఫ్‌రేటు తగింపు

భారత్, యుగోస్లావియా యు ఎ. ఆర్ ల ఒప్పందం

న్యూ ఢిల్లీ, డిసెంబరు 23—తమ తమ దేశాల వాణిజ్యం, ఎగుమతి రంగాలలో 500 రకాలకు పైగా సరకులపై 50 శాతం టారిఫ్ సుంకాన్ని తగ్గించుకొనాలని భారత్, యుగోస్లావియా, యునైటెడ్ ఆరబ్ రిపబ్లిక్‌కు చేశాలు నిర్ణయించాయి.

అయితే సరకుల రకాలపాటు అమలులో వుండగల ఈ ఒప్పందంపై నేడు మూడు దేశాల ప్రతినిధులు సంతకం చేశారు. ఈ ఒప్పందం 1968 ఏప్రిల్ ఒకటినుండి అమలులోకి వస్తుంది.

జమ్మావారి లివరక్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
లేహాలు యిచ్చుటకు నెలవారి మహాసభలు

స్థలము	తేదీ & వేళలు	అడ్రసు
పుదుచ్చేరి	25	ఉ. 9 నుండి 12 బృందావనాలయ్య, బ్యాంక్ & లాడ్జింగ్
కరీం	29	—మీద్ మాధవరావు ప్రధాన, కెపిన్ & దుకాణ్, టిప్పుసుల్తాన్ రోడ్.
చిత్తూరు	5	ఉ. 9 నుండి 11 బిలియర్డ్ లాడ్జి, స్టేషన్ రోడ్.
తిరుపతి	5	సా. 3 నుండి 5 హోటల్ శ్రీనివాసలాడ్జి, బోర్డింగ్ & లాడ్జింగ్, తూర్పు వీధి, తిరుపతి.

జమ్మి వెంకటరమణయ్య & సన్సు,
ప్రధాన కార్యాలయం: మద్రాసు—4 బ్రాంచి: హైదరాబాద్—20

శాశ్వత దంత సుభ్రతకు
ఎపిక్
టూత్ పేస్టు
హెక్సాక్లోరోఫెన్‌తో
Epic TOOTH PASTE
ఎపిక్ టూత్ పేస్టు, పళ్ళ పొడిలో ఉండే హెక్సాక్లోరోఫెన్ ఎప్పుడూ నోటిలోని క్రిములను నాశనం చేస్తుంది. ఎపిక్‌లోని అద్భుతమైన మరుగు పొర శక్తిచేత నిండు లవ్వండిలోపలి పోయి దంతాలకు విగలగలదాంది. నోటికి సుఖం కలిగిస్తుంది.
హాయిగొల్పే పచ్చకర్పూరం. మీకు ఇష్టమైన ఎపిక్‌లో నోటికి సువాసన, దంత శుభ్రత, తెల్లదనం, ఆరోగ్యం పొందండి.
సంపూర్ణమగు చిరమైన ఆరోగ్యమును కలిగించును
ఓరియంట్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 43
MAS-CPE 4657 TEL
ఎపిక్ నైలాన్ టూత్‌బ్రష్
Epic NYLON TOOTHBRUSH
ఇండియాలో మొట్టమొదటి సారిగా క్రిమిసంహారిణి అయిన హెక్సాక్లోరోఫెన్‌తో ఎపిక్ టూత్ పేస్టును తయారుచేసిన సంస్థయే ఆరోగ్యకర మార్గాల సమకారంతో ఎపిక్ నైలాన్ టూత్‌బ్రష్ అమితానందాన్నిస్తూ, గట్టిగా వుండే రంగురంగులతో తయారుచేస్తున్నారు.
ఓరియంట్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు 43.

ఇప్పుడు! పాచ్చు ట్రేడ్ మార్కు జే
డన్‌లప్ హైవే టైరు
ఒక్క డన్‌లప్ హైవే టైరుకే డబుల్-డెక్ ట్రెడ్‌వుంది— అంత సులభంగా అరగని ప్రత్యేక పైభాగంవల్ల హెచ్చు మైలేజీ ఎస్తుంది. లోపలి ట్రెడ్ ప్రత్యేక వేడి నిరోధక శక్తివల్ల కేసింగు వేడెక్కకుండా కాపాడును. ఈ ట్రెడ్ మీకు హెచ్చు మైలేజీ ఎచ్చి కేసింగ్ జీవితాంతం మన్నేలా చేస్తుంది. రోడ్లపార్లు కీడ్రెల్లు చేయించుకోవచ్చును. డన్‌లప్ హైవేను నేడే వాడండి!
1. ఇలా చూడండి: ప్రత్యేక వేడి నిరోధక శక్తిగల లోపలి ట్రెడ్‌వల్ల దూర ప్రయాణాలైన వేడెక్కదు.
2. ఇలా చూడండి: అంత సులభంగా అరగని ప్రత్యేకమైన ట్రెడ్ పై భాగం. మామూలు కంటే హెచ్చు మైలేజీ ఎస్తుంది.
ఓ ప్రత్యేకతవున్న కొత్తరకం డబుల్-డెక్ ట్రెడ్
డన్‌లప్ మీకు మార్గదర్శి!
DGC-39 TS

క్రిస్మస్ సుభాకాంక్షలు

మా వాడుకలు

క్రిస్మస్‌కు ఉల్లాసం బహుమతి విందులతో ఆప్త బంధుమిత్రులను సంతోషపెట్టదలచారా? అయితే మరొకటి లేదు.

క్రిస్మస్ ముందుదినం & క్రిస్మస్ విందుప్రత్యేక వంటకాలు

బుహారి హోటల్ రోడ్

మాంసాహార వంటకములు:
* హాలెండైస్ సూప్
* స్పెషల్ కొంగలాయ్ మాంసము లేక చికెన్ బిరియాని
* టర్కీ రోస్ట్, ఆపిల్ సాసేజ్
* టర్కీ బిరియాని.
* అల్మండ్ చికన్
* స్టవ్‌డ్ పార్ట్రిడ్జ్
* ఇటాలియన్ నెగటివ్ చికెన్
* నెం. 65 చికెన్ (చాలా పొగలది)
* హంగేరియన్ మటన్‌గౌలాష్
* క్రిస్మస్ ప్లమ్ పుడింగ్
* నట్ అండ్ చెర్రీ ట్రైఫిల్
* మిక్స్‌డ్ ఫ్రూట్ కారా బెయిల్.

శాకాహార వంటకములు:
* గోల్డ్ అలా బ్రూసే
* మిక్స్‌డ్ వెజిటబుల్ పిలావ్ పాబాటో సుప్రీమ్
* వేయించిన కేబేజి, బటర్డ్ కేరట్
* స్కాలోప్‌డ్ సెలరీ అండ్ టొమాటా
* ఫ్రెంచ్ ఆపిల్ టార్టలెట్.
* ఇటాలియన్ బీన్స్—టొమాటో
* ఫ్రెంచ్ కాలిఫ్లవర్
* వెజిటబుల్ సలాడ్
* హాట్‌ఫడ్జ్‌డెట్ ఐస్‌క్రీమ్

బుహారి — సెంట్రల్

మాంసాహార వంటకములు
* చికెన్ అండ్ అప్పరాంగిస్ సూప్
* స్టవ్‌డ్ టర్కీ రోస్ట్ లేక మసాలా
* గ్రిల్డ్ పార్ట్రిడ్జ్
* స్పెషల్ మొఘలాయ్ మటన్ చికెన్ బిరియాని
* స్పానిష్ స్క్వాష్ చికెన్
* సవరిస్ ఆఫ్ పుట్
* స్పెషల్ ఫ్రైడ్ చికెన్
* క్రిస్మస్ ప్లమ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ టొమాటో సూప్
* మిక్స్‌డ్ వెజిటబుల్ బిరియాని
* వెజిటబుల్ జాల్ ఫ్రేజి
* స్టవ్‌డ్ టొమాటో
* బట్టర్‌తో కాలిఫ్లవర్ అండ్ బీన్స్
* గ్రీన్ పీస్ ఫ్రై లేక మసాలా
* వేయించిన కరకర్ని—చీసత
* స్పెషల్ కుర్మా ఎస్ ప్రేమ్
* పైనాపిల్ జ్లాంకుబజ

బుహారీ — మెరీనా

మాంసాహార వంటకములు
* ప్లాటింగ్ లెండ్ సూప్
* టర్కీ రోస్ట్ అండ్ ఆపిల్ సాస్
* టర్కీ ఫ్రై— మిరియంతో
* స్పెషల్ చికెన్ బిరియాని
* వెస్టర్న్ చికెన్ స్ట్యూ
* హైదరాబాద్ కైమా
* స్పగెటి ఎలా బొలోనీస్
* మట్టన్ ఇండాడి
* కస్టర్డ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* వెజిటేరియన్ వంటకములు
* టమాటో అండ్ కారెట్ సూప్
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* సెలెట్ సాయిస్ ఎగ్, కారట్సు
* మసాలా వెయించిన బీన్స్
* వెజిటబుల్ గిలోడ్ పకోడా
* టొమాటో చీస్ సాండ్విచ్
* ఆపిల్ పై విత్ కస్టర్డ్
* వెజిటబుల్ సూప్
* కాలిఫ్లవర్ సుప్రీమ్
* స్పెషల్ వెయ్యి పడ
* హవాయియన్ డిలైట్ ఐస్‌క్రీమ్

బుహారీ — చైనాబజార్

మాంసాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ చికెన్ అండ్ మష్‌రూమ్ సూప్
* టర్కీ రోస్ట్ లేక మసాలా
* కాశ్మీర్ మాంసం పులావు
* చికెన్ చిల్లి ఫ్రై
* స్పెషల్ మాంసం బిరియాని
* లక్కిటాట్ ఫ్లమ్ పుడింగ్

శాకాహార వంటకములు
* పికెడ్ వెజిటబుల్ గ్రిల్
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* కాలిఫ్లవర్ మసాలా
* బ్రాడ్ బీన్స్ మసాలా
* చీకూ వెజిటబుల్—చీసత
* స్పెషల్ టుట్టి ఫ్రూటి ఐస్‌క్రీమ్

బుహారీ — ఎగ్మూర్

మాంసాహార వంటకములు
* క్రీమ్ ఆఫ్ అస్పరాగస్ సూప్
* స్టవ్‌డ్ టర్కీ రోస్ట్
* మొఘలాయ్ చికెన్ బిరియాని
* మటన్ పిలావ్ చాప్స్
* అమెరికన్ చాప్ సూయి
* చికెన్ హూయాంగ్
* ఫ్లమ్ పుడ్డింగ్—క్రీమ్ సీసత

శాకాహార వంటకములు
* మష్‌రూమ్ సూప్
* వెజిటబుల్ మికెడ్ గ్రిల్
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* స్టవ్‌డ్ బ్రాడ్ బీన్స్
* ఎగ్ అండ్ చీస్
* కాలిఫ్లవర్ మసాలా

బుహారీ ఇంపీరియల్ గార్డెన్ (వాల్స్ రోడ్, ఎగ్మూరు)

మాంసాహార వంటకములు
* మిక్స్‌డ్ వెజిటేబుల్
* ఆస్పరాగస్ టిప్ సూప్
* చికెన్ సాటెడ్ రెంగ్
* గ్రిల్డ్ పార్ట్రిడ్జ్
* టర్కీ రోస్ట్— ఆపిల్ సాస్
* హాట్ ఫ్లమ్ పుడ్డింగ్

శాకాహార వంటకములు
* ఫ్రెంచ్ ఆనియన్ సూప్
* వెజిటబుల్ బిరియాని
* వెజిటబుల్ ఫ్రైడ్ రైస్
* వెజిటబుల్ సూప్
* కాలిఫ్లవర్ సుప్రీమ్
* చీకూ ఫ్రూట్ ఐస్‌క్రీమ్

స్పెషల్ పండుగ రోజుల్లో మీ కోటా ముందుగా బుక్ చేసుకోండి.
ఐస్‌క్రీములు, కేక్‌లు, టర్కీ, ప్లమ్ పుడ్డింగ్ వైన్ అన్ని యిటలి అయిటమ్‌లు మా బ్రాంచీలన్నింటిలో లభించును.
మీకు కావలసిన వస్తువులు మా సెంట్రల్ కౌంటర్ వద్ద ముందుగా బుక్ చేసుకోండి. వందగిలకు.

బుహారీ హోటల్స్
మద్రాసు.

"మానవ వికాసానికి సంగీతం దోహదకారి"

అరవ అఖిలభారత సంగీత అధ్యాపకుల సభ ప్రారంభిస్తూ అక్కినేని వివరణ

(ఆంధ్రపత్రిక విలేఖరి)

హైదరాబాదు, డిసెంబరు 24 :: అరవ అఖిల భారత సంగీత అధ్యాపకుల సమావేశాలు నిన్న సాయంత్రం లాలీకుడి ప్రారంభమయ్యాయి.

మూడు రోజులపాటు జరుగనున్న ఈ సమావేశాలు మోకుర్తి కళాశాలలో ప్రత్యేకంగా వేయబడ్డ మిక్స్ డిగంబరి పాలస్కూల్ పేట నిర్మించిన సంగీతంలో రాష్ట్ర మంత్రి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించబడినాయి.

ఈ సభలకు 1500 మంది ప్రతినిధులు దేశం నలు మూలల నుంచి హాజరవుతున్నారు. వీరిలో ప్రముఖులు బడేగులాం అలీఖాన్ అండ్ అలీ, భీమసేన్ జోషీ, మేకు దాదూరీ, పండిట్ అనాపు మిశ్రా, కుమార్ గంధర్వ మున్నగువారు వచ్చారు. వీరి కచేరీలుంటాయి.

"సంగీతాన్ని ఆనందించేటందుకు సంగీతం రాకపోయినా ఉండవక్కరలేదు.,, అని ప్రారంభం చేస్తూ శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.

"సంగీతం వినేటంలో ఒక అనుభవమైనది. మానవులలో సున్నితమైన కళాత్మక భావాలకు సంగీతం దోహదం కలుగ చేస్తుంది.,,

ప్రసంగించిన స్వాగతం చెప్పుతూ అధ్యక్షులు సంఘాధ్యక్షులు శ్రీ వి. మోహన్ రావు "ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసిన మోకుర్తి మహిళ మన్యాలను ప్రభుత్వం సరియైన ఎమెంటు గ్రాంట్స్ ఇవ్వటంలేదు అన్నారు. "ఇటీవల సాంకేతిక భవనాలు, ఆడిటోరియంలు నిర్మించినవి సంస్కృతికంగానివు,, అని ఆయన వివరించారు.

ఈ సంగీత అధ్యాపకుల సమావేశ మొట్ట మొదటిసారి 1955లో ఢిల్లీలో జరిగింది.

అనంతరం సంఘం కార్యదర్శి ఆర్. బి. నారాయణ్ సందేశాలు చదివారు.

కుమారి సరళాదేవి (సంయుక్త కార్యదర్శి) శ్రీ అక్కినేని నాగేశ్వరరావును పరిచయం చేశారు.

శ్రీ ఎస్. బి. దేశ్‌పాండే (సంయుక్త కార్యదర్శి) వందన సమర్పణ చేశారు.

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కసు బ్రహ్మానందరెడ్డి హాజరైనారు.

—:o:—

ఇంగీషు కూడా అవసరమే

(తిరుణసేన్ వివరణ

బెంగుళూరు, డిసెంబరు 24 : విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రాంతీయ భాషల వినియోగాన్ని సెంటెలైజ్ చేయడం సాధ్యమవుతుంది? అన్న ప్రశ్నకు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ త్రిగుణసేన్ జవాబిస్తూ 'ఇది అంత అసాధ్యమైన పనిగా మారి మరికి 'రెండో అవసరమేమి' చెప్పారు.

బెంగుళూరు విశ్వవిద్యాలయం స్వర్ణోత్సవంలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

డిస్ట్రిబ్యూటర్లు కావలెను

మిక్సీలు అధునికమైన ఆటోమేటిక్ ప్లాంట్‌వందు "డిడివీ", ఆస్ట్రియా వారి సాంకేతిక సహకారముతో రబ్బరు చేయబడిన కొబ్బరిపూర్ దిండ్లు సోఫాసెట్లు, మెత్తలు, దిండ్లు, కుర్చీలు మరియు ఫర్నిచరుకు కుషనింగ్ పేడింగ్ సాధనములు, బస్ సీట్లు, వీర్ పిల్టర్లు తయారుచేయు సైబర్ ఫోమ్ ప్రైవేట్ లిమిటెడ్, బాలయపట్నం, కన్నమూరు, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రములందు పిల్లా వారిగా డిస్ట్రిబ్యూటర్లు నియమింపబడుటకై దరఖాస్తులు కోరబడుచున్నవి.

వివరములకు:
సైబర్ ఫోమ్ ప్రైవేట్ లిమిటెడ్
C/o పోస్టుబాక్సు నెం: 746, మద్రాస్—6.

క్రిస్మస్ శుభసమయము మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు మా శుభాకాంక్షలు

పద్మజా కమ్మర్షియల్ కార్పొరేషన్

H. O. లబ్బీపేట : : విజయవాడ
టెలి: 4060 — గ్రామ్: 'TRACTORS'
బ్రాంచీలు: రాజమండ్రి లలితారివీధి విజయవాడ-2.
గుంటూరు. నెల్లూరు. కాకినాడ మరియు విశాఖపట్టణం.

DISTRIBUTORS FOR

హిందుస్థాన్ టెక్టార్స్ 15 H. P & 50 H.P ట్రాక్టర్లు
దమ్ము చేయుటలో ప్రసిద్ధి చెందినవి
"లిల్లీవ్స్" ప్రెస్టిజ్ రిఫ్రిజిరేటర్ 4.4 cft. మరియు 6.25 cft. లలో లభించును,
"మరూలరు" టాటరు కూలర్స్.
"యిరెర్" ఎయిర్ కండిషనర్స్.
1 టన్ను మరియు 1½ టన్ను కెపాసిటీలో లభించును.

రాయల్ ఎన్‌ఫీల్డు
మోటారుసైకిల్స్ & పెంటాబిలసి స్కూటర్స్
స్పేరు పార్టులు ఎల్లప్పుడూ దొరుకును
సర్వీసు మా ప్రత్యేకత.

NVKR'S

ఢిల్లీ-హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్

జనవరి 1 నుంచి ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 24: జనవరి ఒకటవ తేదీనుంచి హైదరాబాద్, ఢిల్లీల మధ్య నేరుగా జి. టి. ఎక్స్‌ప్రెస్ నడపే ప్రతిపాదన విరమించబడిందని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను దక్షిణ మధ్య రైల్వే అధికారులు నిన్న విద్యుత్ప్రకటనద్వారా ఖండించారు.

రైల్వే సమాచారశాఖ అధికారి నిన్న ఒక ప్రకటన చేస్తూ, 1968 జనవరి 1 నుంచి ఢిల్లీ, హైదరాబాదులమధ్య నేరుగా ఎక్స్‌ప్రెస్ రైలు నడపబడుతుందని, కాజీపేట—ఢిల్లీల మధ్య డీసెల్ ఇంజన్లతో ఈ రైలు నడుస్తుందని తెలియజేశారు. కాజీపేట దగ్గర ఈ రైలును కలిపేందుకు ఏర్పాటు, కాజీపేటలమధ్య ఒక రైలు నడుపబడుతుందని హైదరాబాద్—ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ హైదరాబాదులో రాత్రి 11.30 గంటలకు బయలుదేరి మూడవ రోజు ఉదయం 7.30 గంటలకు ఢిల్లీ చేరుకుంటుందని అధికారి అన్నారు.

న్యూఢిల్లీ నుంచి హైదరాబాద్ వచ్చే ఎక్స్‌ప్రెస్ న్యూఢిల్లీలో రాత్రి 8.50 గంటలకు బయలుదేరి, మూడవరోజు ఉదయం 5.50 గంటలకు హైదరాబాద్ చేరుకుంటుంది.

—:o:—

జేడ్ బిటన్ యాత్రకు సన్నాహాలు పూర్తి

భారత అనుమతితో రష్యన్ యువకుని నిరీక్షణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: బ్రిటన్ ప్రభుత్వం కోరిన రష్యన్ యువకుడు అజీజ్ బంగేష్ బ్రిటన్‌లో ప్రవేశించడానికి అవసరమైన లాంఛనాలన్నీ పూర్తి అయినాయని భారత ప్రభుత్వం అనుమతిస్తే ఇవ్వవచ్చునని బ్రిటిష్ హైకమిషనర్ అధికారి ఒకరు నేడు చెప్పారు.

బ్రిటిష్ హైకమిషనర్ జాన్ ఫ్రిమన్ నేడే సాయంత్రం విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్‌ను కలుసుకొని, అయనకు ఈ విషయంపై బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి వివరించారు.

ఇది ఇలా వుండగా నేటికి సిల్లపరోజు కూడా శ్రీ జెడు అమెరికా రాయబార కార్యాలయంలోనే ఆశ్రయం పొంది వున్నాడు.

శ్రీ జెడు యొక్క 'పాస్‌పోర్టు సరిచూడబడినది. అతను బ్రిటన్ ప్రవేశించేందుకు అనుమతి పెట్టుకున్నాడు. అయితే దీన్ని రాజకీయం ఆశ్రయం అనేవుత్తుందా? అని అనుమానిస్తున్నాము అని కూడా అధికారి అన్నారు.

అయితే ప్రస్తుతం అమెరికా రాయబార కార్యాలయంలో వున్న శ్రీ జెడ్ అది దాటితే భారత దేశంలో వున్నట్లు అవుతుంది. అతను దేశంలోని నియమ నిబంధనలకు కట్టుబడి వుండవలసి వుంటుంది అని ఒక ప్రకటించారు.

—:o:—

భాషా సమస్యపై జాతీయ సదస్సు

రాజాజీ సూచన

మద్రాసు, డిసెంబర్ 24: ప్రశాంతమైన వాతావరణంలో భాషా సమస్యను గురించి పరిశీలన జరపడానికి భారత ప్రభుత్వంవారు పార్లమెంటుకు పైన తాము ఏ చట్టం చేయనున్నదని శ్రీ సి. రాజగోపాలాచారి నేటి రాత్రి స్పష్టం చేశారు.

శ్రీ రాజగోపాలాచారి ఒక ప్రకటనచేస్తూ శాసనాల ద్వారా కార్యాలయాలలో అధికారభాష అధికారణను సమీక్షించడం జరిగిన ప్రయత్నం, హిందీ, హిందీయేతర ప్రజలను సంతృప్తి పరచడంలో విఫలమైనదన్నారు. మద్రాసు మంత్రులతో చర్చించి అనంతరం తాను ఈ ప్రకటన చేశారు.

పన్నుల వసూలు: అధికారుల బాధ్యత

—మొరార్జీ వివరణ

అహమ్మదాబాదు, డిసెంబర్ 23—నిజాయితీ పన్ను చెల్లింపుదారులు అన్యాయానికిగాని, ఇబ్బందికిగాని గురికాకుండా ఉండే నిమిత్తం, పన్ను చెల్లింపు దారులకు, పరిపాలనా యంత్రాంగానికి మధ్య పరస్పర విశ్వాసంతో కూడిన వాతావరణాన్ని సృష్టించాలని పన్నులకు సంబంధించిన వాతావరణ శాఖ ప్రధాన మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు కోరారు.

పన్నుల కేంద్ర సంఘం సంఘం దశమ సమావేశాన్ని ప్రారంభిస్తూ శ్రీ దేశాయ్ ఈ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చేయబడిన వివిధ సూచనలను ప్రస్తావించి, అవి అన్ని కూడా పన్ను చెల్లింపుదారులకు కట్టుబడివున్న మినహాయింపు సమస్యలకు సంబంధించినవిగా అయిన పేర్కొన్నారు. ప్రభుత్వ అధికారాన్ని అభివృద్ధి పరచే విధాన లను సూచించవలసినదిగా సంఘ సభ్యులను శ్రీ దేశాయ్ కోరారు.

వార్షిక డిపాజిట్ పథకాన్ని ప్రస్తావించి, ఆ పథకం ఆలస్యాన్ని ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఈ ప్రధాన మంత్రి చెప్పారు.

పాతాళంలో ఇబ్బందులను తొలగించడానికి చట్టాన్ని సవరించే విషయాన్ని ప్రభుత్వం విచారించాలని కూడా ఆయన కోరి ఇచ్చారు.

చట్టాన్ని వ్యాఖ్యానించడంలోగా, సిద్ధాంతీకరించడంలోగా, అధికారులు పన్ను చెల్లింపు ఇచ్చిన అధికారాలను, పన్ను చెల్లింపుదారుల సౌకర్యంకోసం వాణిజ్య సంఘాలకు, ఇతర ప్రజా సంస్థలకు అభివృద్ధిపరిచాలని సూచించారు.

పన్ను వసూళ్లు ముందుకోరుకు వచ్చిన దరఖాస్తుల పరిష్కారణ శీఘ్రంగా జరగాలన్న సూచనను ప్రస్తావించి, అవసరమైనంగా ఉన్న కేసులను 1969 మార్చి మాసాంతంలోగా పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి జరుగుతున్నదన్నారు.

పాకిస్తాన్‌కు చైనా బుణ సహాయం

ఢాకా, డిసెంబరు 23 : పాకిస్తాన్‌కు చైనా కొత్తగా 20 కోట్ల రూపాయల వడ్డీలేని బుణం ఇవ్వడానికి సంసిద్ధత తెలిపిందని ఆర్థిక ప్లానింగ్ కమిషన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. అహ్మద్ పత్రికా విలేఖరులకు తెలియజేశారు. 1965లో చైనా పంజారు చేసిన ఇరుకోట్ల డాలర్ల బుణం పరే ఈ కొత్త బుణం కూడా 20 సంవత్సరాలలో చైనాకు వస్తువుల ఎగుమతి ద్వారా వాపసు చెల్లించాలని అయన చెప్పారు.

ఏ.వి.ఎం. ప్రొడక్షన్స్ వారి
చూడండి
అవే కళ్ళు
తొస్మన్ కలర్
కథ దర్శకత్వం
A.C. త్రిలోక్‌చందర్ M.A
సమర్పణ
AVM PRODUCTIONS

క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలు



అధునాతన ఉక్కు సర్కీచరు.

లల్లూరాం అండ్ కంపెనీ,

హెడ్. ఒ. 11—14—3, వెంకటాచారి వీధి, విజయవాడ-1.
బ్రాంచి: 1065, తిరువళ్ళువర్ సాలై, మద్రాసు—19.

లల్లూరాం ప్రొడక్టులు ఇక్కడ కూడా లభించును

శ్రీకాకుళం: మహాలక్ష్మి ఏజన్సీస్—రాజేంద్రనగర్ : రాజమండ్రి: నాగేశ్వరరావు—చిత్తూరు : శ్రీ వెంకటేశ్వర హార్డ్‌వేర్ స్టోర్స్—ఏలూరు: బృందావన్ స్టోర్స్—పాలకొల్లు : మణి ఏజన్సీస్— ఏలూరు: మార్కెట్ ట్రేడర్స్— నెల్లూరు : శ్రీ బాలాజీ ఏజన్సీస్— కాళహస్తి : సర్వాణి ఏజన్సీస్—కొత్తపల్లి : శ్రీనివాస లక్ష్మీ ప్రైజ్ డిస్ట్రిబ్యూటర్స్ — సింధ్యాల : ఎ. సోమయాజులు అండ్ కె. సుబ్రహ్మణ్యయాజులు — అమ్మనబ్రోలు : శ్రీ లక్ష్మీనరసింహ స్టోర్స్ — చిత్తూరు : ఎ. అర్జున్ చక్ర మర్చంట్ — మద్రాసు సిటీ : సరోజ ఏజన్సీస్—మధురై : లక్ష్మీ స్టోర్స్—సేలం : మహాలక్ష్మి ఏజన్సీస్— తిరుచినాపల్లి : శేఖర్ ట్రేడర్స్ అండ్ ఏజన్సీస్—తిరువన్నామలై: రాజలక్ష్మి ఏజన్సీస్—కోటాగిరి: కర్నాటకా కార్పొరేషన్

SUVARNA

శాంతియుతంగా ఉద్యమ నిర్వహణ

ప్రజలకు 14 మంది ఎం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: నిజానికి ఉద్యమంలో గాని, అందోళనలోగాని పాల్గొన్నప్పుడు శాంతియుతంగా వ్యవహరించవలసిందిగా వారికి సంబంధించినవారికి' 14 మంది పార్లమెంటు సభ్యులు నిన్న ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

ఈ విజ్ఞప్తిపై శ్రీయుతులు డి. కె. కుంటే, బెల్లాపి విఠలాచార్య, ఎ. కె. కోపిలి, పి. రామమూర్తి, ఎ. సి. టి. టి, ఎస్. ఎం. జోషి, పి. కె. దేవరుబాయి, ఎ. డి. ఎం, హెచ్. వి. దాదా, జి. లింగమ్మ, ఎ. కె. గోపాలన్ సంతకాలు చేశారు.

విద్యాసంస్థలు, పార్లమెంటు, శాసనసభలు, న్యాయస్థానాల పనిచేయు కాపాడవలసిందని ప్రభుత్వ ఆస్తులు, స్టాల్ బోర్డులు, రాయబంధాన్ని విషయంలో జోక్యం కల్పించుకోవలసిన కోరారు.

తియ్యటి మాట

మృదువైన తీయటి మాటలను ప్రేమించుచూ.
గుసగుస లాడు సమయమున పద్మిని
దుర్గంధ నాశనమునకు బినాకా టూత్‌పేస్ట్
క్లోరోఫిల్ లభ్యము చేయుచున్నది.
తద్వారా సంభాషణంతయు తీయగనే యుండును.

CIBA
Binaca

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by Radhakrishna at the Andhra Patrika Press Gandhi Nagar Vijayawada-3. Editor: S. ambau Prasad, hone: Vijayawada 566 , 5426.



మీరు చాలా మంచి కానుకను కొనజాలరు ప్రేమకు లేక నొప్పికు

కోకో మాల్టీన్ — శక్తిని తెలిగి చేయుచున్నది

కోకో మాల్టీన్ లేబొరేటరీస్ ప్రొపరైటర్: ట్రేడ్ లింక్స్ ప్రైవేట్ లి., 46, హుసా రోడ్, న్యూ ఢిల్లీ-1
SOUTHLAND

INTERADS C.M.C. 3